RNI: TELTEL12215
https://youtube.com/@PrabhathasuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

RANGAREDDY, EDITION : 01, VOLUME :194 EDITOR: CHERUKU UPENDAR, DATE : WEDNESDAY 29 NOVEMBER 2023 PAGES:4 RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 194 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : బుధవారం 29 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

## సుప్రీంలో మంత్రి మల్లారెడ్డికి ఊరట

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ మంత్రి మల్లారెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణ ఎన్నికల్లో సీహెచ్ మల్లారెడ్డి సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు న్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు ఆదేశాలు సవాల్ చేస్తూ కందాడి అంజిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను

మిగతా 2లో



### టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికుల రెస్క్యూ

## ఆపరేషన్ సుఖాంతం

- 41 మందినీ ఆసుపత్రికి తరలింపు
- 17 రోజులుగా శ్రమించిన అధికారులు, సిబ్బంది
- కార్మికులు క్షేమంగా బయటపడడంతో హర్షం వ్యక్తం చేసిన ముర్ము, మోదీ



ఉత్తరాఖండ్- ప్రభాత సూర్యుడు

ఉత్తరాఖండ్ లో నవంబరు 12న ఓ టన్నెల్ కూలిపోగా, 17 రోజుల పాటు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని టన్నెల్ లోనే చిక్కుకుపోయిన 41 మంది కార్మికులను ఎట్టకేలకు సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. అధికారులు, సిబ్బంది పడిన శ్రమకు ఫలితం దక్కింది. కార్మికుల రెస్క్యూ ఆపరేషన్ సుఖాంతం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపది

మిగతా 2లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణలో...

# ఎమర్జెన్సీనే..!

### ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్



గజ్వేల్- ప్రభాత సూర్యుడు

కాంగ్రెస్‌కు ఓటేస్తే ఇందిరమ్మ రాజ్యం కాదు కదా ఎమర్జెన్సీ వస్తుందని సీఎం, గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే అరాచకమేనని అన్నారు. పేదలు ఆకలి కేకల మధ్య నలిగిపోతున్న సమయంలో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి రెండు రూపాయలకు కిలో బియ్యం తీసుకొచ్చి వారి ఆకలి తీర్చారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు ఏమీ చేయలేదని, ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. బీజేపీని మనం

మిగతా 2 లో

### గాజాలో కాల్పుల విరమణ

## మరో 48 గంటలు పొడిగింపు

- 60శాతానికి పైగా ఇళ్ళు ధ్వంసం



గాజా- ప్రభాత సూర్యుడు

గాజాలో గత నాలుగు రోజులుగా అమలవుతున్న కాల్పుల విరమణను మరో 48గంటలు పొడిగించారు. ఇరు పక్షాలు ఇందుకు అంగీకరిం చాయని మధ్యవర్తి ఖతార్ తెలిపింది. దీంతో ఇరు పక్షాల అధీనంలో వున్న బందీలు మరింత మంది విడుదలవుతారనే ఆశలు నెలకొన్నాయి. మరోవైపు కాల్పుల విరమణ మరింతగా పొడిగించే అవకాశాలు వుండవచ్చనే అంచనాలు, ఆశలు కూడా పెరిగాయి. దీనివల్ల గాజాలోకి మరింతగా మానవతా సాయం అందుతుంది. కాగా, నాల్గవ రోజు బందీల మార్పిడిలో భాగంగా 33మంది

మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్

### ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

- ముగిసిన ఎన్నికల ప్రచారపర్వం
- సోషల్ మీడియాలోనూ ప్రచారం బంద్
- కోడ్ ఉల్లంఘిస్తే కేసులు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఎన్నికల ప్రచార రణగొణ ధ్వనులు బంద్ అయ్యాయి. ఈ రెండు రోజులూ ఓటరే రారాజు. ఎక్కడైనా ఎన్నికల కోడ్ నిబంధనల ఉల్లంఘన జరిగితే

మిగతా 2లో



## చంద్రబాబుకు సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

టీడీపీ అధినేత ఎన్.చంద్రబాబు నాయుడుకి అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. బెయిల్ రద్దు పిటిషన్‌పై డిసెంబర్ 8లోగా రాత పూర్వకంగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం చింది. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో 17 ఏపై తీర్పు వచ్చిన తరువాత చంద్రబాబు బెయిల్ రద్దు కేసు వింటామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు

మిగతా 3 లో



## గులాబీ ప్రభంజనం ఖాయం..!

### -బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కామారెడ్డి- ప్రభాత సూర్యుడు

"నీళ్లు.. కరెంట్.. కొలువుల కోసం పోరాడి తెలంగాణను తెచ్చుకున్నాం. సాధించింది చాలా వుంది.. సాధించాల్సిది ఇంకా వుంది అంతా.. పొరపాట్లు జరగలేదని అనట్లేదు. మేమూ మనుషులమే.. కొంత అసంతృప్తి.. కొన్ని అలకలు వున్న మాట వాస్తవమే సరిదిద్దుకుంటాం. ఈసారి అన్నీ పూర్తి చేసుకుంటాం.. మూడోసారి గులాబీ ప్రభంజనం ఖాయం.. కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం పక్కా..!" అని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. సిరిసిల్ల, కామారెడ్డిలో కేటీఆర్ మంగళవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.." వందల సభలు.. రోడ్ షోలు.. హాల్ మీటింగ్స్‌లో కోట్ల మందిని నేరుగా కలు సుకున్నాం.. వాళ్ల మనసు తెలుసుకున్నాం.. ఆదిలాబాద్ నుంచి ఆలంపూర్ దాకా, బాసర నుంచి భద్రాచలం దాకా ప్రజలు వెల్లువలా

మిగతా 2లో

### అవినీతిలో

# కేసీఆర్ పభుత్వం

### - రోడ్ షోలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ

మల్కాజిగిరి- ప్రభాత సూర్యుడు

రాష్ట్రంలో కేసీఆర్ నిరంకుశ ప్రభుత్వానికి ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఏఐసీసీ నాయకులు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ రోడ్‌షోలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. డప్పు దరువులతో, బతుకమ్మ, బోనాలు, వివిధ నృత్యాలతో వేలాది మంది ప్రజలతో ఆనంద్ బాగ్ చౌరస్తా నుంచి మల్కాజ్‌గిరి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తే, కేసీఆర్ కుటుంబం ప్రజలను అడ్డగోలుగా దోచుకుంందని అన్నారు. బడుగు బలహీన తరగతుల ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం తప్ప.. ప్రజలు బాగుపడలేదని చెప్పారు.

రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మేము పాలకులము



కాదు.. ప్రజల సేవకులమన్నారు. తెటలంగాణలో ప్రవేశపెట్టిన పథకాలు అన్నింటిలో 30 శాతం కమీషన్ తీసుకున్న ఘనత కేసీఆర్ కుటుంబానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీలను తమ ప్రభుత్వం అధికారంలో రాగానే

మిగతా 2లో

# అవినీతిలో కేసీఆర్ పభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణకు చేసినదేమీలేదని, ప్రజలను మోసం చేస్తూ తన ఆస్తులను పెంచుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజలను మోసం చేసిన కేసీఆర్‌ను గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు. మల్కాజ్‌గిరి అభ్యర్థి మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ.. మల్కాజిగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటేనని.. ఎల్లవేళలా ఒకరికొకరుగా ఉంటూ సహకరించుకుంటూ వస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు ప్రియాంక గాంధీ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో మంగళవారం నిర్వహించిన రోడ్ షోలో ఆమె పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీకి బిల్లులు పాస్ చేసుకునేందుకు అవసరమున్న ప్రతిసారీ బీఆర్ఎస్ అన్ని రకాలుగా సహకరిం చిందన్నారు. నేడు బీఆర్ఎస్, ఎంఐఎం నాయకులపై ఎక్కడైనా ఏవైనా దాడులు జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో అవినీతిలో కూరుకుపోయిన ఈ ప్రభుత్వాన్ని పారదోలాల్సిన బాధ్యత ప్రజలదేనని తెలిపారు. దేశంలో లౌకికతత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ జోడో యాత్ర నిర్వహించి చరిత్ర సృష్టించారన్నారు. నేడు దేశంలో అత్యధిక ధనికమైన పార్టీల్లో బీజేపీ, బీఆర్ఎస్ ఉన్నాయని, అన్ని డబ్బులు వారికి ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి సన్నిహితులైన అదానీకి రూ.16 వేల కోట్ల బ్యాంకు రుణాన్ని మాఫీ చేశారని.. ఇది ఎందుకోసం చేశారన్నారు. ప్రస్తుతం ధర్మం, జాతీయతపై ఎన్నికలు నడుస్తున్నాయని.. ఈ ఎన్నికల్లో ప్రజలు ధర్మం వైపు నిలబడాలని విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ది ఫామ్‌హౌస్ పాలన అని.. దేశంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా పాలించలేదన్నారు. యువకుల ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ వచ్చిందని.. కానీ నేడు యువకులకు ఉద్యోగాలు మాత్రం రాలేదన్నారు. ఛత్తీస్‌గడ్, కర్నాటక, రాజస్థాన్‌ల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని.. అక్కడి ప్రజలకు తాము ఇచ్చిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఒక్కసారి అక్కడి పాలన గురించి తెల్సుకుని తెలంగాణలోనూ కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత.. స్థానికంగా షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుతోపాటు నిమ్జ్ రైతుల సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. సభలో కర్నాటక మంత్రి భీమన్న కండ్రే, రెహమాన్, పార్లమెంటు పరిశీలకులు డాక్టర్ విజువల్ రెడ్డి, అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్, ఎంపీపీ గిరిధర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నాంపల్లి బజార్‌ఘాట్‌లో సభకు ఆటోలో వచ్చిన రాహుల్**

బీజేపీకి ఎంఐఎం బీ టీమ్‌గా పని చేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్‌ను దెబ్బ తీయాలనే ఉద్దేశంతోనే మజ్లిస్ పోటీ చేస్తోందన్నారు. ఎంఐఎం అభ్యర్థులు ఎక్కడ పోటీ చేయాలో బీజేపీ నిర్ణయి స్తుందని ఆరోపించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బజార్ ఘాట్‌లో నిర్వహిం చిన ఎన్నికల సభకు రాహుల్‌గాంధీ ఆటోలో వచ్చారు. భద్రతా వాహనాలను ముందు పంపించి ఓ సామాన్యుడి మాదిరిగా ఆటోలో సభా వేదిక వద్దకు చేరుకున్నారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఇప్పటివరకు నిరంకుశ ప్రభుత్వం ఉందని, డిసెంబర్‌లో ప్రజల ప్రభుత్వం వస్తుందన్నారు. కాళేశ్వరం మొదలుకొని అన్ని ప్రాజెక్టుల్లోనూ అవినీతి రాజ్యమేలిందన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రేమతో కూడిన దేశాన్ని నిర్మించేందుకు చేసిన ప్రయత్నానికి ఎంతో ఆదరణ లభించిందని తెలిపారు. ఈడీ, సీబీఐ, ఐటీ పేరుతో 24 గంటలు అధికారులను, ఏజెన్సీలను తన వెంటే ఉంచి దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తనపై 24 కేసులు నమోదు చేశారని చెప్పారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ కలిసి దేశంలో కోపం, ద్వేషాన్ని పెంపొందించి మతతత్వ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం ప్రభుత్వం అసదుద్దీన్ ఒవైసీ, సీఎం కేసీఆర్‌పై ఏదైనా కేసు పెట్టిందా? విచారణ జరిపారా.. ఉంటే చూపించమని ప్రశ్నించారు. వీరంతా బీజేపీకి మద్దతుదారులుగా ఉంటూ రైతు చట్టాలు, నోట్ల రద్దు, జీఎస్టీ విషయంలో కలిసి కట్టుగా మద్దతు ఇచ్చినట్టు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి లక్ష కోట్ల ఖర్చును చూపించి తెలంగాణ ప్రజల డబ్బులు దండుకున్న వ్యక్తి కేసీఆర్ అని ఆరోపించారు. ధరణి పోర్టల్ ద్వారా 20 లక్షల మంది భూములను లాక్కున్న ఘనత కేసీఆర్‌దేనన్నారు. ప్రజల నుంచి లాక్కున్న డబ్బులు మొత్తం త్వరలో కట్టిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాదులో మెట్రో, ఎయిర్‌పోర్ట్, ఐటీసిటీ నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని చెప్పారు. నాంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ ఎంఐఎం ముస్లింల అభివృద్ధి కోరుకోవడం లేదన్నారు. నాంపల్లిలో ఓటమి భయంతో ప్రతి ఇంటికీ ఒవైసీ తిరుగుతున్నారని చెప్పారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే నాంపల్లిని అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణలో ఎమర్జెనే

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు నెత్తిన పెట్టుకోవాలని ప్రశ్నించారు. 24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా.. శ్వాసగా బతుకుతున్న గజ్వేల్ తన గౌరవాన్ని పెంచిదని, సీఎంను చేసి తనను ఈ స్థాయికి తెచ్చిందని అన్నారు. గజ్వేల్ రోల్ మోడల్‌గా ఎదిగిందని, మరోసారి అవకాశం ఇస్తే ఈ కీర్తిని మరింత ఇనుమడింపచేస్తానని తెలిపారు. ఎన్నికల ప్రచారం ముగింపు రోజైన మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్, వరంగల్ జిల్లా వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ఆయన మాట్లాడారు.

యాభై ఐదేండ్ల కాంగ్రెస్ పాలనలో రక్తపాతం సృష్టించారని, పదవులు కావాల్సిన వారికి ఇందిరమ్మ రాజ్యం అవసరమని, తెలంగాణ ప్రజలకు అవసరం లేదని తెలిపారు. ఎమర్జెన్సీ సృష్టించి 400 మందిని పొట్టన పెట్టుకున్న కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం ఇవ్వొద్దని కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జిల్లాకు ఒకటి ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఇలాంటి సమయంలో బీజేపీకి ఓటు వేసి పిచ్చి పోచిగాళ్లం కావొద్దన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులకు పొలం లేదు, పొద్దు లేదు, రైతుల గురించి అసలే తెలియదని, ధరణి ఎత్తేస్తే భూములు అమ్ముకోవచ్చని వారు చూస్తున్నారని ఆరోపించారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయాల నిర్వాసితుల త్యాగాన్ని తాను ఎప్పుడూ మరువలేదని, వారికి ఉపాధి కోసం అనేక పరిశ్రమలు తీసుకురావడానికి మంత్రి కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల తర్వాత వాటిని గజ్వేల్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామన్నారు. గజ్వేల్ ప్రాంతం తనకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని, ఈ గడ్డను ఎప్పుడూ మరువనని స్పష్టంచేశారు. గజ్వేల్ అభివృద్ధిని దేశ విదేశాల ప్రజా ప్రతినిధులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు వచ్చి పరిశీలిస్తున్నారంటే ఏ స్థాయిలో అభివృద్ధి జరిగిందో చెప్పనక్కరలేదన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ కాంతారావు, గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్లు రాజమౌళి, రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు వేసుకున్న వారికి పట్టాలు

వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో కేసీఆర్ మాట్లాడుతూ.. ముగింపు సభ ఓరుగల్లులో నిర్వహించడం మంచి పరిణామమని, వరంగల్ నగరం తనకు సెంటిమెంట్ నగరమని తెలిపారు. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు వేసుకున్న వారికి పట్టాలు ఇస్తామని, ఇప్పటికే కొంతమందికి ఇచ్చామని, మిగతావారికి కూడా అందజేస్తామని తెలిపారు. వరంగల్ పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావుల సాక్షిగా మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ కొలువుదీరుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ, కరెంటు కోతలు, ఆకలి చావులు, ఎన్‌కౌంటర్లు, నిర్బంధాలు, అని%ెూ%. అలాంటి దుష్టపాలన తెలంగాణ ప్రజలకు అవసరమా అని అన్నారు. పదేండ్ల కిందట పురుడు పోసుకున్న తెలంగాణ రాష్ట్రం.. బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అన్ని రంగాల్లో దూసుకుపోతున్నదని, ప్రశాంతంగా ఉన్న రాష్ట్రాన్ని ఆగం చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో కార్మికులు చెల్లించే ట్యాక్స్‌లను ఎన్నికల అనంతరం రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఆకాశాన్ని ముద్దు పెట్టుకునేలా బహుళ అంతస్తుల్లో అత్యాధునికమైన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం మీ కండ్లముందే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ హయాంలో నిజాంలు నిర్మించిన ఆజామ్ జాహీ మిల్లును సర్వనాశనం చేయడమే కాకుండా మిల్లు స్థలాలను రియల్ ఎస్టేట్‌గా అమ్ముకున్నారని తెలిపారు. నిధుల విషయంలో రాజీ పడకుండా కొట్లాడి మరీ తెచ్చుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్న వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉన్నదని అన్నారు. సభలో మంత్రులు సత్యవతి రాథోడ్, వేముల ప్రశాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎంపీ పసునూరి దయాకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్

(మొదటిపేజీ తరువాయి)

పోలీస్ కేసులు తప్పవని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ హెచ్చరించారు. రాష్ట్రంలో సైలెంట్ పీరియడ్ మొదలైందనీ, 144వ సెక్షన్ అమల్లోకి వచ్చిందని చెప్పారు. గురువారం జరిగే పోలింగ్‌కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. మంగళవారంనాడిక్కడి ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వికాస్‌రాజ్ మాట్లాడారు. సోషల్ మీడియాలోనూ ఎన్నికల ప్రచారం నిషిద్ధమనీ, ఈసీ అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశముంటుందని చెప్పారు. ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు పూర్తయ్యింది. కొన్ని నియోజకవర్గాల్లో శాంతి భద్రతల దృష్ట్యా సాయంత్రం 4 గంటలకే ప్రచారాన్ని నిలిపివేయాలని ఈసీ ఆదేశించింది.

సోషల్ మీడియాతో పాటు సినిమా హాళ్లు, టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో కూడ రాజకీయ ప్రచారం చేయరాదు. రాజకీయపార్టీలు పంచే ఓటరు స్లిప్పులపై పార్టీల గుర్తులు ఉండకూడదు. పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్‌పోల్స్ నిషేధం. ఎన్నికల నిర్వహణ విధుల్లో ఉన్న 1.48 లక్షల మంది ముందస్తుగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవారం ఉదయం నుంచి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి ఎన్నికల సామాగ్రిని పోలింగ్ బూత్‌లకు తరలించే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ప్రిసైడింగ్ ఆఫీసర్లు సహా ఎవరికి ఎక్కడ డ్యూటీలు కేటాయించారనే వివరాలన్నీ సీల్డ్ కవర్లలో ఉంటాయి. సంబంధిత సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు వచ్చాకే ఈ సీల్డ్ కవర్లు ఓపెన్ చేసి, డ్యూటీలు ఎక్కడ పడిందీ చెప్తారు. ఓటర్ల తరలింపునకు వాహనాలు సమకూర్చడం నేరం. ఇప్పటికే ఈసీఐఎల్ సాంకేతిక సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు చేరుకున్నారు. 30వ తేదీ ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తారు. ఈవీఎమ్‌ల వద్దకు ఏజెంట్లు వెళ్ళకూడదు. అక్కడి వైర్లను తాకరాదు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే సదరు ఏజెంట్లను బూత్ నుంచి బయటకు పంపేస్తారు. 27,094 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఉంటుంది. 7,571 ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్ల బయట కూడా వీడియో కెమెరాలు ఏర్పాటు చేస్తారు. ఇవన్నీ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానమై ఉంటాయి. పోలింగ్ స్టేషన్లకు ఈవీఎమ్‌ల తరలింపు రాకపోకలు ఒకే రూట్‌లో జరగాలి. మధ్యలో ఎక్కడా వాహనాలు నిలుపరాదు. ఓటర్ల సెల్‌ఫోన్లను పోలింగ్ బూత్‌లోకి అనుమతించరు. 12 వేలకు పైగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు.

బీఆర్ఎస్ పార్టీ బుధవారం నిర్వహించే దీక్షా దివస్ అనుమతి కోసం తమకు ఎలాంటి దరఖాస్తులు అందలేదని వికాస్‌రాజ్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఓడిపోతే తన శవయాత్ర జరుగుతుందని ఎన్నికల ప్రచారంలో కామెంట్ చేసిన పాడి కౌశిక్‌రెడ్డి అంశం ఇంకా తమ దృష్టికి రాలేదనీ, ఎన్నికల పరిశీలకుల నివేదిక వచ్చాక చూస్తామని అన్నారు. స్థానికేతరులు నియోజకవర్గాల నుంచి వెళ్లిపోవాలి. పోలింగ్ సరళి పరిశీలనకు అభ్యర్థితో పాటు ఒకే వాహనానికి అనుమతి ఉంటుంది. పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎమ్‌లు స్ట్రాంగ్ రూములకు వెళ్లే వరకు సదరు వాహనాలను అభ్యర్థి లేదా వారి తరఫు ఏజెంట్లు ఫాలో కావొచ్చు. మొత్తం 35,655 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు. తొలిసారిగా 27,178 మంది ఇండ్ల నుంచి ఓట్లు వేశారు. ఓటరు స్లిప్ ఓటరు గుర్తింపు కాదు. అది కేవలం సమాచార పత్రం మాత్రమే.

# సుప్రీంలో మంత్రి మల్లారెడ్డికి ఊరట

(మొదటిపేజీ తరువాయి)

మంగళవారం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. 2014, 2018, 2023 ఎన్నికల్లో మల్లారెడ్డి సమర్పించిన వేర్వేరు అఫిడవిట్లలో విద్యాపరమైన అంశాలు భిన్నంగా ఉన్నాయని పిటిషనర్ ఆరోపించారు. రిటర్నింగ్ అధికారిపై చర్యలు తీసుకోవాలన్న విజ్ఞప్తిని తెలంగాణ హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో అంజిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అంజిరెడ్డి తరపు అడ్వొకేట్ ఆన్‌రికార్డ్స్ ఆనంద్ దిలీప్ వాదనలు వినిపిస్తూ.. అఫిడవిట్‌లో విద్యా పరమైన అర్హతల్లో 2014లో కళాశాల పేరు, 2018, 2023ల్లో తేడాగా ఉందని, వయసు కూడా తప్పుగా ఉందని ఆరోపించారు. ఆర్వోకు ఫిర్యాదు చేసినా, హైకోర్టుకు వెళ్లినా ఆశించిన ఫలితం రాలేదని తెలిపారు. అఫిడవిట్‌లో వెరిఫైడ్ ఎట్, డేట్ అనే కాలమ్స్ కూడా మల్లారెడ్డి పూర్తి చేయలేదని, ఎన్నికల కమిషన్‌ను ప్రజల్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. రిట్ దాఖలు చేయకూడదని, ప్రజా ప్రాతినిధ్య చట్టం ద్వారా వెళ్లాలని హైకోర్టు చెప్పిందని ధర్మాసనం దష్టికి తీసుకొచ్చారు. ఆనంద్ దిలీప్ వాదనల్ని కేవియేటర్ మల్లారెడ్డి తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి, రమేష్ అల్లంకిలు తోసిపుచ్చారు. మల్లారెడ్డి రెండు అఫిడవిట్లు దాఖలు చేశారని పిటిషనర్ ఒక అఫిడవిట్ చూసి వివరాలు లేవని భావించారని కోర్టు దష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఈ కేసులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని హైకోర్టు తీర్పును సమర్థిస్తూ పిటిషన్ కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది.

## టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికుల రెస్క్యూ

# ఆపరేషన్ సుఖాంతం

(మొదటిపేజీ తరువాయి)

ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కాగా, టన్నెల్ నుంచి కార్మికులను విడతల వారీగా బయటికి తీసుకువచ్చారు. వారిని ప్రత్యేక అంబులెన్స్ ల ద్వారా చిన్యాలిసౌర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. టన్నెల్ లో చిక్కుకుపోయిన 41 మందికి రూ. 1 లక్ష చొప్పున ఆర్థికసాయం అందించనున్నట్టు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ప్రకటించారు. వారికి పూర్తిగా కోలుకుని ఇంటికి వెళ్లేంతవరకు ఆసుపత్రుల్లో చికిత్సకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# గాజాలో కాల్పుల విరమణ మరో 48 గంటలు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

పాలస్తీనియన్ ఖైదీలు ఇజ్రాయిల్ జైళ్ళ నుండి విడుదలయ్యారు. వారు మంగళవారం తెల్లవారు జాముకు తూర్పు జెరూసలేం, వెస్ట్ బ్యాంక్ పట్టణమైన రమల్లాకు చేరుకున్నారు. మరోవైపు హమస్ విడుదల చేసిన 11మంది ఇజ్రాయిలీ మహిళలు, పిల్లలు సోమవారం రాత్రికి ఇజ్రాయిల్‌లోకి ప్రవేశించారు. వీరిని తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రెడ్ క్రాస్ తెలిపింది. ఏది ఏమైనా హమస్ సైనిక సామర్థ్యాలను అణచివేయడానికే తాము కట్టుబడి వున్నట్లు ఇజ్రాయిల్ మరోసారి ప్రకటించింది. గాజాలో 16ఏళ్ల హమస్ పాలనకు ముగింపు పలుకుతామని చెప్పింది. కాగా ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో ఇజ్రాయిల్ సైనికులు ఇద్దరు పాలస్తీనియన్లను చంపేశారు. ఇప్పటివరకు గాజాలో 15వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. తూర్పు జెరూసలేంతో సహా వెస్ట్ బ్యాంక్‌లో ఇప్పటివరకు 231మంది పాలస్తీనియన్లు మరణించారని ఐక్యరాజ్య సమితి మానవతా కార్యకలాపాల సహాయ కార్యాలయం (ఒసిహెచ్ఎ) వెల్లడించింది.

కాల్పుల విరమణ జరగడంతో గాజాలో చోటు చేసుకున్న విధ్వంసాన్ని అంచనా వేసేందుకు అవకాశం కలుగుతోంది. ఈ నేపథ్యంలోనే అక్కడి పరిస్థితులకు సంబంధించిన వివరాలు వెల్లడవుతున్నాయి. గాజాలో ఆరోగ్య వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించని పక్షంలో మరింతమంది మరణించే అవకాశముందని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. అల్‌షిఫా అస్పత్రిలో డయాలసిస్ యూనిట్‌ను పునరుద్ధరించారని, రోగులను కూడా చేర్చుకుంటున్నామని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. గాజాలో సుదీర్ఘకాలం కాల్పుల విరమణ ఆమలు చేయాలని, మొత్తంగా బందీలందరినీ విడుదల చేయాలని యుఎన్ చీఫ్ కోరారు.

గాజా వ్యాప్తంగా 60శాతానికి పైగా ఇళ్ళు ధ్వంసమయ్యాయని ఐక్యరాజ్య సమితి తన కొత్త నివేదికలో తెలిపింది. ఇజ్రాయిల్ బాంబు దాడుల కారణంగా మొత్తంగా ఉత్పత్తి స్తంభించిపోయిందని ఫలితంగా రోజుకు 16లక్షల డాలర్ల నష్టం జరిగిందని పాలస్తీనా కేంద్ర గణాంకాల బ్యూరో వెల్లడించింది. వ్యవసాయ పరికరాలు, వేలాదిగా వృక్షాలు, పొలాల విధ్వంసాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ నష్టాలు ఇంకా ఎక్కువగానే వుంటాయని బ్యూరో తెలిపింది.

# గులాబీ ప్రభంజనం ఖాయం..!

(మొదటిపేజీ తరువాయి)

తరలివచ్చారు. జనంలో ఒక పాజిటివ్ వైబ్రేషన్ కనిపించింది” అన్నారు. కొత్త రికార్డులు నెలకొల్పడం.. చరిత్ర సృష్టించడం కేసీఆర్‌కు కొత్తకాదు..! ప్రజల ఆశీర్వాదం.. అభిమానంతో సౌత్ ఇండియాలో మూడోసారి సీఎంగా అరుదైన ఘనత సాధించబోతున్నారన్నారు. ఈ రెండ్రోజులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఫేక్ న్యూస్‌లను.. ఫేక్ ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు సమయంలో టీఆర్ఎస్ పాత్ర, కేసీఆర్ కృషి, నాటి పరిస్థితులను, నేడు సాధించిన ప్రగతిని గుర్తించి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ కొత్త పార్టీ కాదు మనం.. చెత్త బుట్టలో విసిరేసిన పార్టీ..! తెలంగాణను 50 ఏండ్లు ఏడిపించిన పార్టీ అని విమర్శించారు. తెలంగాణను వున్న ఏకైక గొంతుక కేసీఆర్.. ఆ గొంతును నొక్కేయాలని చూస్తున్నారు.. కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని కేటీఆర్ అన్నారు.

# చంద్రబాబుకు సుప్రీం నోటీసు

(మొదటిపేజీ తరువాయి)

న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం. త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మలతో కూడిన ధర్మా సనం విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది రంజిత్ కుమార్ వాదనలు వినిపిస్తూ చంద్రబాబుకు హైకోర్టు విధించిన బెయిల్ షరతులను పొడిగించా లని కోర్టును కోరారు. అలాగే "ఈ కేసు గురించి పబ్లిక్ డొమైన్‌లో ఎటువంటి ప్రకటన చేయకూడదు" అని అన్నారు. వెంటనే చంద్రబాబు తరఫు న్యాయ వాది సిద్దార్థ అగర్వాల్ జోక్యం చేసు కుని అత్యున్నత న్యాయస్థానం లో పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఆ శాఖ అధికారులు ఇప్పటికీ బహి రంగ ప్రకటనలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. "స్కిల్ కేసుపై బహిరంగంగా మాట్లాడ కుండా ఉండటానికి మాకు అభ్యంతరం ఏమీ లేదు. కాని అదే షరతు రెండు వైపులా వర్తింపజేయాలి" అని పేర్కొన్నారు. దీనికి సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. "షరతు నిందితుడికి వర్తిస్తుంది.అది ప్రభుత్వానికి వర్తించదు" అని అన్నారు. విచారణ వాయిదా వేయ కుండా నోటీసలు జారీ చేయాలని రోహత్గీ కోరారు. "ప్రతివాదికి నోటీసు జారీ చేయాలి. 40 పేజీల బెయిల్ ఆర్డర్‌లో మెరిట్‌పై నిర్ధారణలు ఉన్నాయి. నేను బెయిల్ ఆర్డర్‌లో కనుగొన్న వాటిని చూపిం చాలి. ఇది 300 కోట్ల ప్రజా నిధుల నుండి మళ్లించిన కేసు" అని రోహత్గీ, ధర్మాసనానికి తెలిపారు.

నోటీసు జారీ చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభ్యర్థనను కోర్టు అంగీకరించడమే కాకుండా, ఈ కేసు నుండి ఉత్పన్నమయ్యే సబ్ జ్యూడీస్ విషయాల గురించి పబ్లిక్ డొమైన్‌లో మాట్లాడకుండా చంద్ర బాబు నాయుడుకు బెయిల్ షరతును కొనసాగించా లని ఆదేశించింది. అయితే, రాజకీయ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించడం, పాల్గొనడంపై నిషేధం విధించే ఇతర బెయిల్ షరతును విధించేందుకు ధర్మాసనం నిరాకరించింది.

ఈ షరతులను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులో విధించింది. అయితే చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయబడినప్పుడు షరతును పొడిగించలేదు.సంక్షిప్త విచారణ ముగింపులో జస్టిస్ బేలా ఎం. త్రివేది ఇలా అన్నారు "నోటీస్ జారీ చేస్తాం. డిసెంబరు 8న కౌంటర్ దాఖలు చేయాలి. నవంబర్ 3న హైకోర్టు విధించిన అన్ని షరతులు బహిరంగ ర్యాలీలు, సమావేశాలను నిర్వహించడం, పాల్గొనడం మినహా కొనసాగుతాయి. డిసెంబర్ 11న తదుపరి విచారణ జరుపుతాం" అని పేర్కొన్నారు.

## ఆన్‌లైన్‌లో ఓటర్ స్లిప్‌ను ఇలా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..!




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం 3.26 కోట్ల మంది ఓటర్లకు స్లిప్పులను పంపిణీ చేసింది. ఈ నెల 25వ తేదీతో ఈ ప్రక్రియ ముగిసింది. అయితే వివిధ కారణాల వల్ల ఇంకా కొందరికి స్లిప్పులు అందలేదు. అలాంటి ఓటర్లు నేరుగా స్లిప్పులు పొందేందుకు ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించింది. ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్‌లోకి వెళ్లి ఓటరు వివరాలు నమోదు చేసి ఓటరు జాబితాలో పేరు ఉందా? లేదా? తెలుసుకోవచ్చు. అదే సమయంలో ఓటర్ స్లిప్పును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. ఈ స్లిప్పులో పోలింగ్ బూత్ వివరాలు, పోలింగ్ తేదీ, ఓటర్ సీరియల్ నెంబర్ వంటివి ఉంటాయి.

- మొదట నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ వెబ్ సైట్‌లోకి వెళ్లాలి.. https://voters.eci.gov.in/
- సైట్ ఓపెన్ అయిన తర్వాత ఎలక్టోరల్ రోల్ ట్యాబ్ పైన క్లిక్ చేయాలి.
- అక్కడ క్లిక్ చేయగానే కొత్త వెబ్ సైట్ ఓపెన్ అవుతుంది.
- ఓటర్ లిస్టులో మీ పేరు ఉందా? లేదా? అని రెండు మార్గాల్లో చెక్ చేసుకోవచ్చు.
- మొదటి మార్గంలో మీ పేరు, మీ తండ్రి లేదా భర్త పేరు, వయస్సు, పుట్టిన తేదీ, లింగం, రాష్ట్రం, జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గం ఎంటర్ చేయాలి.
- రెండో మార్గంలో ముందుగా మీ ఓటర్ ఐడీ కార్డు నెంబర్‌ను ఎంటర్ చేయాలి.
- మీరు ఇచ్చిన వివరాల ఆధారంగా వెబ్ సైట్ మీకు మీ ఓటరు సమాచారాన్ని అందిస్తుంది.
- ఓటర్ లిస్టులో కనుక పేరు లేకుంటే మీకు నో రికార్డ్ ఫౌండ్ అని వస్తుంది.

### ఎస్సెమ్మెస్‌తో ఓటర్ లిస్టు చెక్ చేసుకోండిలా

- ముందుగా మీ మొబైల్ మెస్సేజ్ సెక్షన్‌లో EPIC అని టైప్ చేయాలి.
- స్పేస్ ఇచ్చి ఓటర్ ఐడీ కార్డు నెంబర్‌ను ఎంటర్ చేయాలి.
- ఈ ఎస్సెమ్మెస్‌ను 9211728082 కు లేదంటే 1950 నెంబర్‌కు పంపించాలి.
- ఆ తర్వాత మీ మొబైల్ స్క్రీన్‌పై మీ పోలింగ్ స్టేషన్ నెంబర్, మీ పేరు డిస్‌ప్లే అవుతాయి.
- ఓటర్ లిస్టులో మీ పేరు లేకపోతే నో రికార్డ్ ఫౌండ్ అని సమాధానం వస్తుంది.

# కాంగ్రెస్‌ది సుతి లేని సంసారం

## - రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట-- ప్రభాత సూర్యుడు

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధమై తెలంగాణ తెచ్చిన మహాత్ముడని, మీరు ఒక్కరోజైనా కొట్లాడారా దీక్షలు చేశారా.. కుర్చీ మీద కూర్చోవడానికి సిద్ధమవుతారా.. అని బీజేపీ, కాంగ్రెస్‌ను ఉద్దేశించి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీజేపీ, కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజు మంగళవారం సిద్దిపేటతో పాటు చేగుంటలో మంత్రి భారీ రోడ్‌షో నిర్వహించారు. పూల వర్షంలో, టపాసుల శబ్దంతో రోడ్‌షో సాగింది. పాత బస్టాండ్ వద్ద ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే సిద్దిపేట అని అన్నారు. ప్రతిసారి మెజార్టీ పెంచుతూ నన్ను గెలిపించారని, ఈ జన్మ మీకే అంకితం అన్నారు. పార్టీ కోసం ప్రచారం చేయమని నన్ను రాష్ట్రానికి పంపించారని, నేను లేకున్నా మీరే ముందుండి గ్రామ గ్రామాన నా తరఫున ప్రచారం చేశారని, మీ ప్రేమ వెలకట్టలేనిదని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ సాధ్యమైందని, తెలంగాణ రావడంతోనే సిద్దిపేట జిల్లా అయిందని, రైలు వచ్చిందని, గోదావరి జిల్లాలు తెచ్చుకున్నామని అన్నారు. తాగునీటికి గోసగా ఉన్న సిద్దిపేట జిల్లాకు, రెండు పంటలు పండే విధంగా సాగునీటిని తెచ్చుకున్నామని అన్నారు. ప్రతిపక్షాలు విమర్శలు చేస్తే మీ ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్‌ది సుతి లేని సంసారం అని, వారికి ఓటు వేయవద్దని కోరారు. నా కుటుంబం సిద్దిపేట అని, ప్రజలే నా కుటుంబ సభ్యులన్నారు. ఐదు సంవత్సరాలు రేపే ఎన్నికలు అన్న విధంగా ప్రతిరోజు పని చేశానని, దసరా, రంజాన్, క్రిస్టమస్ పండుగలు ఇక్కడే నిర్వహించుకున్నామని అన్నారు. సిద్దిపేట ప్రజలే నా బలం.. నా బలగం అని అన్నారు. పేదలకు అండగా ఉండేది గులాబీ జెండా.. కారు గుర్తు అని అన్నారు. ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో ప్రజలందరూ పాల్గొని, పోలింగ్ శాతం పెంచాలని, దేశంలో మారుమోగే విధంగా మెజార్టీ తీసుకురావాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు. సిద్దిపేట చుట్టూ ఉన్న హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రెండు రోజులు కష్టపడి పని చేయాలని కోరారు.

మంత్రి వేములవాడ కమాన్, నర్సాపూర్ చౌరస్తా, కమాన్ మీదుగా ముస్తాబాద్ చౌరస్తా%ా% అక్కడి నుంచి పాత బస్టాండ్ వరకు భారీ రోడ్డు షో నిర్వహించారు. అడుగడుగునా మంత్రిపై పూల వర్షం కురిపించి ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ రోడ్ షోలో జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు సాయిరాం, సంపత్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'60 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో రాష్ట్రానికి ఊరగబెట్టింది లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లో చేగుంట పట్టణ కేంద్రంలో విద్యార్థులకు డిగ్రీ కాలేజ్, స్పోర్ట్స్ వాళ్లకి స్టేడియం మంజూరు చేసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేస్తా' అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. చేగుంట పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా వడియారం నుంచి మెదక్ రోడ్డు గాంధీ చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ చేతి గుర్తుకు ఓటు వేసి రాష్ట్రాన్ని అంధకారంపాలు చేయకూడదని అన్నారు. బీజేపీ రాష్ట్రంలో రాదని, కల్లబొల్లి మాటలు చెప్పి గెలిచిన బీజేపీ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని కోరారు. దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రెండు పర్యాయాలుగా ప్రజలందరూ ఆశీర్వదిస్తే ఎంపీగా గెలిచి ఏడు నియోజకవర్గాలకు నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని, నేను దుబ్బాక బిడ్డని ఇక్కడే చదువుకొని అక్షరాలు నేర్చుకున్నానని, చేగుంట హైవే రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రహదారి అక్కడ ఎంతోమంది యాక్సిడెంట్లకు గురై చనిపోయారని, విషయాన్ని నా దృష్టికి తీసుకువస్తే బ్రిడ్జిని మంజూరు చేయించానని తెలిపారు. తూప్రాన్ ఫ్లైఓవర్ బ్రిడ్జి, నర్సింగ్ మండలం జప్తి శివనూర్, రామయంపేటలో బ్రిడ్జిలను మంజూరు నేనే చేయించుకు వచ్చానని, కష్టపడి పని నేను చేస్తే ఇటీవల గెలిచిన దొంగ, లుచ్చ మాటల ఎమ్మెల్యే ఫొటోలు దిగి తాను మంజూరు చేయించానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. నెల రోజుల్లో చేగుంటకు డిగ్రీ కాలేజ్ మంజూరు చేయిస్తానని, ఆడుకోవడానికి స్టేడియం, గజ్వేల్ తరహాలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు చేస్తానన్నారు. చేగుంట నుంచి మెదక్ కు వెళ్లే దారిలో రైల్వే గేట్ బ్రిడ్జిని మంజూరు చేయించారని, టెండర్లు కూడా పూర్తి అయ్యాయని, సంవత్సరం లోపల బ్రిడ్జి పూర్తవుతుందని, రైల్వే స్టేషన్ రోడ్డు, చేగుంటలో అన్ని కుల సంఘాల భవనాలకు తమ గెలవగానే కచ్చితంగా మంజూరు చేయిస్తానని పూర్తి బాధ్యత నాదేనా అని తెలిపారు. దొంగ, లంగ మాటలు చెప్పేటోడు సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును, ఎంపీగా ఉన్న తనని వక్రభాషతో తిట్టారని, త్వరలోనే నా సత్తా ఏంటో చూపిస్తా, తాను ధర్మం వైపు నిలబడతా అన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్

సిద్దిపేట, సిద్దిపేట కలెక్టరేట్



శాసనసభ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని హుస్నాబాద్, సిద్దిపే ట, దుబ్బాక, గజ్వేల్ శాసనసభ నియోజకవల పరిధిలో గల మొత్తం 1151( హుస్నాబాద్ 304, సిద్దిపేట 273 దుబ్బాక 253 గజ్వేల్ 321) పోలింగ్ కేంద్రాల పరిధిలో 9 లక్షల 48 వేల 664 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరూ 30న తమ ఓటు హక్కును ఉపయో గించుకో వాలని కోరారు. ఎన్నికల సంఘం మార్గద ర్శకాల ప్రకారం పోలింగ్ 30న ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసా గుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 1151 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1151 మంది అసిస్టెం ట్ ప్రిసైడింగ్ అధికారులు, 2302 మంది అథర్ ప్రిసై నింగ్ అధికారులు విధులు నిర్వహిస్తారని, వారికి అదనంగా 817 మంది రిజర్వు సిబ్బంది అందు బాటు లో ఉంటారన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతా వరణం లో నిర్వహించేందుకు 1400 మంది జిల్లా పోలీస్ సిబ్బంది, 10 కంపెనీలకు చెందిన సుమారు 1000 మంది పారా మిలటరీ సిబ్బంది విధులు నిర్వ హిస్తార న్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళ వారం సాయంత్రం 5 గంటల నుండి డిసెం బర్ 1 ఉదయం 5 గంటల వరకు 144 సెక్షన్ అమ ల్లో ఉం టుందన్నారు. ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కు వమ ంది జమకూడొద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సి విజిల్ యాప్ ద్వారా కానీ, 1950 టోల్ ఫ్రీ నెంబ ర్‌కు కానీ తగు ఆధారాలతో ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకా రం చర్యలు తీసుకుంటామన్నారు. నేటి సాయంత్రం 5 గంటల నుండి 30న పోలింగ్ పూర్తయ్య వరకు జిల్లా లో గల మద్యం దుకాణాలనన్నింటిని క్లోజ్ చేశా మని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో అక్రమంగా తరలి స్తున్న 2 కోట్ల 50 లక్షల రూపాయల నగదు, 3.7 కోట్ల రూపాయల విలువైన 2.8 లక్షల లీటర్ల లిక్కర్, 13 కిలోల వెండి, 300 కేజీల గంజాయిని సీజ్ చేశామ న్నారు. ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకొని ఎన్నికల పోలింగ్ నిర్వహించే విద్యా సంస్థలు, ఇతర కార్యాల యాలకు ఎన్నికల రోజు, ఎన్నికలకు ఒక రోజు ముందు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలరీలు, కర్మాగారాలు, ఫ్యాక్టరీలు అన్నింటికీ వేతనంతో కూడిన సెలవులను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు ఆశపడి ఓటును దుర్వినియోగం చేసుకోరాదని, ప్రశాంతంగా ఓటును వేసేందుకు అన్ని ఏర్పాట్లను చేశామని, ప్రజలు నిర్భ యంగా వారికి నచ్చిన వారికి ఓటు వేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మనీ, మద్యం ప్రభావం లేకుండా చూడాలని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో ఓటు వేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్ అధ్యక్షతన ఎన్నికల నిఘా బృందాలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. అధికారులు జయశ్రీ, మన్మోహన్ ప్రసాద్, బుటియా, ఎ.వెంకదేష్ బాబు, వివేక్ కుమార్ సిన్హా, సీపీ శ్వేత, జిల్లా అదనపు కలెక్టర్ (దుబ్బాక ఆర్వో) గరిమా అగ్రవాల్, అడిషనల్ డిసిపి అడ్మిన్ అందె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ చేతిలో మరోసారి మోసపోవద్దు

## - బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ చేతిలో మరోసారి మోసపోవద్దని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి సూచించారు. మంగళ వారం హైదరా బాద్‌లోని హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లా డారు. 30న ప్రజాస్వామ్యానికి సంబంధించిన పండుగ జరుగబోతున్న దన్నారు. ప్రజలంతా కుటుంబ, అవినీతి పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేతిలో మోసపోవద్దనీ, నక్కలాగా కూర్చుని వేచి చూస్తున్న కాంగ్రెస్ మాయలో పడొద్దని కోరారు. రాష్ట్రంలో తమ పార్టీకి రోజురోజుకీ ఆదరణ పెరుగుతున్నదని చెప్పారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీకి అవగాహన లేక మాట్లాడుతున్నారని విమర్శించారు. బీజేపీ కనుసన్నల్లో మజ్లీస్ ఎలా పని చేస్తుందని ప్రశ్నించారు. మజ్లిస్‌ను పెంచి పోషించిందీ, దారుసలాంను ఆ పార్టీకి కట్టబెట్టిందీ కాంగ్రెస్ పార్టీనే అని విమర్శించారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ మజ్లిస్ గుండాయిజాన్ని సమర్థించ బోమన్నారు. ప్రాజెక్టుల పేరుతో పెద్ద ఎత్తున ప్రజా ధనాన్ని దోపిడీ చేసిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే ఆర్థిక విధ్వంసం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రజలెవ్వరూ నమ్మట్లేదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ కె.లక్ష్మణ్ అన్నారు. మంగళవారం హోటల్ కత్రియాలో ఆయన మీడియాతో మాట్లాడారు. మోడీ, అమిత్‌షా, నడ్డా పర్యటనలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సహాన్ని ప్రజలు కోరుకుం టున్నారని చెప్పారు. కేసీఆర్ అబద్ధపు మాటల్ని వినివిని ప్రజలు విసిగి వేసారిపోయారని తెలిపారు. వేలం పాట మాదిరిగా పోటీ పడి పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు సంభందించిన హామీలనే బీజేపీ ఇచ్చిందన్నారు. కర్నాటక ప్రజల సొమ్ముతో తెలంగాణలో ఎన్నికల ప్రకటనలు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్‌కు ఎప్పుడూ 60 సీట్లు దాటలేదనీ, ఏపీ ప్రాంతం ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేదని చెప్పారు.

## బహుజన రాజ్యం వస్తేనే బడుగు బలహీన వర్గాల బతుకులు మారుతాయి

### బహుజన సమాజ్ పార్టీ నాయకులు వంగాల కృష్ణ ప్రసాద్



**మంచాల - ప్రభాత సూర్యుడు :** బహుజన రాజ్యం వస్తేనే బడుగు బలహీన వర్గాల బ్రతుకులు మారుతాయి. ఈ సందర్భంగా వంగాల కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బహుజన సమాజం ఏకం కావాలని బహుజన సమాజ స్థాపన కోసం నిలబడాలని ఆత్మగౌరవాని కాపాడుకోవాలని అన్నారు. దొరల అధికార మార్పిడి తప్ప అభివృద్ధి జరగదని ఇబ్రహింపట్నం లో మద్యం డబ్బు సంచులతో ఇద్దరు రెడ్లు బహుజన బిడ్డలను ఆగం చేస్తున్నారు. ఆలోచించి ఓటు వేయాలని శత్రువును ముఖాముఖి ఎదుర్కొనే వీలు లేనప్పుడు పరద చాటు ఓటు తో బుద్ధి చెప్పాలని ఇబ్రహింపట్నం ప్రజలను కోరారు.

## మరొక్కసారి ఆశీర్వదించండి ప్రజా సేవకుడిగా పని చేస్తా

### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఆదిభట్ల- ప్రభాత సూర్యుడు :** శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిభట్ల ,మున్సిపాలిటీలో ని శేరిగూడ, ఎంపీ పటేల్ గూడ, కమ్మ గూడ, యాచారం మొగుళ్ళ వంపు, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ రోడ్ షో ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలలో, గ్రామ గ్రామాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు భీమ, కెసిఆర్ కిట్టు, ఆసరా పింఛన్లు, ఇలాంటి పథకాలు కెసిఆర్ తీసుకొచ్చి పేదల అభివృద్ధి కృషి చేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే 400 రూపాయలకు గ్యాస్, మహిళలకు సౌభాగ్య లక్ష్మి అందజేసి పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందజేస్తామని హామీ ఇచ్చారు. మరొక్కసారి నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారీ మెజార్టీతో గెలుపు మాదే

**చిన్న శంకరంపేట్ -ప్రభాత సూర్యుడు :** అధిష్టానం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలతో తెలంగాణ అభివృద్ధి చెందుతుందని డిసెంబర్ తొమ్మిదవ తేదీన కాంగ్రెస్ అధికారం చేపట్టిన వెంటనే గ్యారెంటీలు అమలు అవుతాయని ప్రజలు బాగుపడే కాలం వచ్చిందని శంకరంపేట సర్పంచ్ రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కచ్చితంగా మెదక్ నియోజకవర్గంలో నలపై వేల పైచిలుకు ఓట్లతో రోహిత్ రావును గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తపరిచారు.



## పద్మారెడ్డి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం: లక్ష్మారెడ్డి

**చిన్న శంకరంపేట్- ప్రభాత సూర్యుడు**



కెసిఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిన సేవలు,ఇరవైనాలుగు గంటల కరెంటు, రైతుబంధు లాంటి పథకాలే పద్మ దేవేందర్ రెడ్డి ని మూడవసారి నియోజ కవర్గ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపి స్తారని మళ్లీ కేసిఆర్ ప్రభుత్వం వస్తుందని రైతుబంధు మండల కమిటీ కన్వీనర్ కె లక్ష్మారెడ్డి అన్నారు. పది సంవత్సరాలలో తెలంగాణ అన్ని రంగాలలో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**- కుట్రపూరిత స్వార్థ రాజకీయాలు నమ్మొద్దు - అమలు సాధ్యం కానీ హామీలతో ఓటర్లను మభ్యపెడుతున్నారు - కిషన్ రెడ్డిని మరొక్కసారి ఆశీర్వదించండి - మాజీ సర్పంచ్ రాజు నాయక్**


**యాచారం- ప్రభాత సూర్యుడు**

అసెంబ్లీ ఎన్నికలకు మరో 2 రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో, గ్రామ ప్రజలు పార్ట్ టైమ్ రాజకీయ నాయకుల ఎత్తుగడలను తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ ఏనాడూ ప్రజల కష్ట సుఖాలలో పాలు పంచుకోని నాయకులు, 5 సంవత్సరాల తర్వాత మన ముందుకు వచ్చి మాయ మాటలతో మన ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి కుట్రపూరిత స్వార్థ రాజకీయ కుట్రలను ముక్త కంఠంతో మనం అందరం ఎదుర్కోవాల్సిన అవసరం ఉంది. 5 సంవత్సరాల కాలంలో ఏనాడు కూడా ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోని నాయకులు గడప గడపకు తిరుగుతూ అమలు సాధ్యం కాని హామీలతో ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఎత్తుగడలను ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త తిప్పి కొట్టాలి. మీ అభిమాన నాయకుడిగా నా వద్దకు ఆపద సమయంలో వచ్చిన ఏ ఒక్కరిని కూడా నిరాశ పరచని నాయకుడిగా, నేను చేసే విజ్ఞప్తి ప్రతి పక్ష పార్టీలు చేసే మోసపూరిత హామీలను నమ్మి మోస పోకండి. నిరంతరం అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు ఎమ్మెల్యే



మంచిరెడ్డి కిషన్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి మరొక్కసారి ఆశీర్వదించండి. ఓటు అనే ఆయుధంతో 4 వ సారి కారు గుర్తుకు ఓటు వేసి మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసే దాంట్లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు అవ్వాలి. మీకు ఎటువంటి ఆపద వచ్చినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేస్తూ, గ్రామ ప్రజలంత మన నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని గెలిపించుకుంటారని ఆశభావం వ్యక్తం చేస్తూ కోరుకుంటున్న.

## మెదక్ గడ్డపై కాషాయ జెండా ఎగరడం ఖాయం: పోగుల రాజు



**చిన్న శంకరంపేట్ -ప్రభాత సూర్యుడు :** మోడీ ప్రజలకు చేసిన సేవలు , సుస్థిరమైన ప్రభుత్వం, బీసీ ముఖ్యమంత్రి డబుల్ ఇంజన్ సర్కార్‌తో తెలంగాణ లో రోడ్లు డ్రైనేజీ వంటి సమస్యలు నెరవేరుతాయని శంకరంపేట మం డల పార్టీ అధ్యక్షులు పోగుల రాజు అన్నారు. భారీ మెజార్టీతో బడుగు బలహీన వర్గాల వ్యక్తి మెదక్ బిజెపి అభ్యర్థి పంజా విజయ్ ముదిరాజ్ గెలవడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు

### - సీపీఐ(ఎం) అభ్యర్థి దశరథ్‌ను శాసనసభకు పంపించండి

### - రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య



**ముషీరాబాద్ - ప్రభాత సూర్యుడు :** "చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు స్పష్టం కనిపిస్తోంది.. ప్రజాసమస్యలపై నిత్యం పోరాడుతున్న సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దశరథ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి శాసనసభకు పంపించండి.. అక్కడ ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు" అని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని దోమలగూడ చౌరస్తా నుంచి అన్నానగర్ చౌరస్తా వరకు పాదయాత్ర చేశారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య హాజరై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు కనిపిస్తున్న దన్నారు. చట్టసభల్లో కార్పొరేట్ల, పెట్టుబడిదారులకు ఉపయోగకరమైన చర్చలు.. లేదంటే ఒక పార్టీని ఇంకో పార్టీ తిట్టుకోవడం మాత్రమే జరుగుతోందన్నారు. కమ్యూనిస్టులు శాసనసభలో ఉంటే ప్రజా సమస్యల మీద చర్చ జరిగేందుకు పట్టుపడతారన్నారు. పేద ప్రజల సమస్యలపై పోరాడుతారని తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి దశరథ్‌ను శాసనసభకు పంపించాలని ఓటర్లను కోరారు. అనంతరం పాదయాత్ర భారీ జన సందోహంతో ముందుకు వెళ్లింది. అన్నానగర్ వద్ద సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి.నర్సింహారావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం దోస్తీ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. నగరంలో బీజేపీ అభ్యర్థులు గెలిస్తే మత కొట్లాటలు సృష్టిస్తారని చెప్పారు. కమ్యూనిస్టులకు వేసే ప్రతి ఓటు ఎంతో విలువైనది అన్నారు. కామ్రేడ్ దశరథ్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థి దశరథ్ మాట్లాడుతూ.. ముషీరాబాద్ నియోజకవర్గంలో బస్తీస్థాయిలో అణువణువూ ప్రజా సమస్యలు తెలిసిన వ్యక్తిని తానని, పోటీలో ఉన్న ఇతర పార్టీల అభ్యర్థులెవరూ ఏనాడూ నియోజకవర్గ సమస్యల మీద పోరాడిన చరిత్ర లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నగర కార్య దర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాసరావు, ఎం.వెంకటేష్ పాల్గొన్నారు.

## ఈవీఎంల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

### - డిప్యూటీ డీఈవో, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎంల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. మంగళవారం గోషామహల్, నాం పల్లి, కార్వాన్ నియోజకవర్గాలకు చెందిన డీఆర్సీ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న ఈవీఎంలు పంపిణీ కార్యక్రమంతో పాటు ఎన్నికల అధికారులకు చేయాల్సిన భోజన ఏర్పాట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు, ఇంజ నీరింగ్ అధికారులతో మాట్లాడుతూ ఈవీఎంల పంపిణీకి సంబంధించిన షెడ్స్, కౌంటర్లు, భోజనం తయారి, పంపిణీ చేయటానికి కౌంటర్లు ఎక్కువగా ఏర్పాటు చేసి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఆహారం శుభ్రంగా తయారు చేసి సమయా నికి అందించాలని, ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడా లని సూచించారు. షెడ్స్, కౌంటర్లు ఏర్పాటులో ఏమైనా పనులు మిగిలి ఉంటే త్వరగా పూర్తిచేసి సిద్ధంగా ఉంచాల న్నారు. నేడు జరగనున్న ఈవీఎంల పంపి ణీ చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పోలింగ్ అధికారు లను ఎక్కువసేపు వేచి ఉండకుండా ఎక్కువ కౌంటర్లు ఏర్పా టు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిట ర్నింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సహాయ రిట ర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌కు భారీ ఐటీ పార్కులు

**గజ్వేల్- ప్రభాత సూర్యుడు :** 'గజ్వేల్ నియోజకవర్గం సస్యశ్యామలంగా ఉందంటే కొండపోచమ్మ, మల్లన్నసాగర్ నిర్వాసితుల త్యాగం వెలకట్టలేనిదని సీఎం, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేసీఆర్ తెలిపారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ భూనిర్వాసితులకు ఉపాధి అవకాశాలతో పాటు వారికి కావాల్సిన బెనిఫిట్స్ అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే నిర్వాసితులకు పూర్తి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. 12 పరిశ్రమలు తెస్తామన్నారు. కాలుష్యం లేని పరిశ్రమలు తీసుకొచ్చి అందరికీ ఉపాధి చూపిస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించమన్నారు. కొండపోచమ్మ జలాశయం వద్ద కుండపోచమ్మ దేవస్థానం నిర్మిద్దామని ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్టులు టూరిజం స్పాట్గా మారినట్లు తెలిపారు. నాచారం దేవస్థానం మరింత అభివృద్ధి చేస్తామన్నారు. గజ్వేల్ శాటిలైట్ సిటీగా మారుతుందని, ట్రిబుల్ ఆర్ రోడ్డు మరింత అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఇంద్రమ్మ రాజ్యంలో పేదరికం నిర్మూలన చేయలేక పోవడంతోనే దళితులు ఇంకా వెనుక పడ్డారని తెలిపారు. పైగా ఎమర్జెన్సీ ప్రకటించి అనేక మంది ప్రాణాలు తీసిందన్నారు. మొదటగా గజ్వేల్ నియోజకవర్గంలో దళితులందరికీ దళిత బంధు అమలు చేస్తామన్నారు. దీంతో దళితుల దరిద్రం పోతుందని ఆయన చెప్పారు. నా వయసు వచ్చే ఫిబ్రవరి నాటికి 70 సంవత్సరాలవుతుందని, తెలంగాణ అభివృద్ధి శ్వాసగా జీవిస్తున్నానని తెలిపారు. గజ్వేల్ గడ్డ నుంచి ప్రతి పల్లెకు నీరు అందిస్తున్న ఘనత గజ్వేల్‌కే దక్కిందన్నారు. ఈ నెల 30న కారు గుర్తుకు ఓటు వేసి గజ్వేల్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ప్రతాపరెడ్డి, శాసనమండలి ఉప చైర్మన్ బండ ప్రకాష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు, మాజీకార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, గ్రంధాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215